NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2012

# TELUGU FIRST ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours | 70 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This paper consists of 25 pages. Please check that your paper is complete.

2. Read the instructions to each question carefully.

3. Answer TWO questions, each on a different genre, taking note of choices given.

4. All answers must be in Telugu.

5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2012

పేపర్ 2

ఈ పేపర్‌లో నాలుగు(4) భాగములు ఉన్నాయి. (నవల, నాటకము, చిన్నకథలు, పద్యములు). మీరు వాటిలో ఏరెండు భాగములయినా తీసికొని వ్రాయండి.

మీరు తీసిన ప్రశ్నలను వేరవేర భాగమునుంచి వ్రాయాలి. మీరు వ్రాసిన జవాబులు ఒకే భాగము నుంచి వద్దు.

IEB Copyright © 2012

1. వ భాగము

**నాటకము (DRAMA)**

1.1 **ESSAY**

ఈ క్రింది నాటకమునకు తగిన అర్థము మీ సొంత మాటలలో వ్రాయండి.

# సినిమా

(శేషగిరి, రామారావు ప్రవేశింతురు.)

శేష:—రామారావూ! ఎక్కడికి బయలు దేఱుచున్నావు? సెలవులలో పాఠములు చదువనక్కర లేదా? వేషము వేసికొని బయలు దేఱితివే? ఎక్కడకు?

రామా:—ఈదినము ఆదివారముకదా? పగటివేళ చూపించు సినిమా చూచుటకు బయలు దేఱితిని.

శేష:—నీకు ఇంత సినిమాపిచ్చి పనికిరాదు. మొన్ననేకదా సినిమా చూచితినని నాతో చెప్పితివి. అప్పుడే ఈ రోజు సినిమా చూచుటకు పోవుచున్నావే! ఇటులైన నీకు చదువు వచ్చినట్లే!

రామా:—ఏమి నీ వెఱ్ఱి? సినిమా చూచెడివారికి చదువు రాదనియేనా నీ ఊహ! వారందఱును పనికి మాలిన వారనియా నీ అభిప్రాయము? బాగున్నది!

శేష:—ఏమందువు?

రామా:—ఏమందునా? సినిమా చూచుట తప్పు కాదని అందును. సినిమాలు చూచుటవలన చాల ప్రయోజనములు కలుగును. పగలంతయు కష్టపడి పనిచేసిన

వారికి రాత్రిపూట సినిమా చూచుటవలన ఆనందము కలుగును. శ్రమను మఱచెదరు. క్రొత్తక్రొత్తవిషయములు తెలిసికొనవచ్చును. ఈ రోజులలో పాఠశాలలో కూడ సినిమాలు చూపించుచున్నారు. మనము చదివినదానికంటె చూచినది త్వరగా మనస్సునకెక్కును. ఏమందువు?

శేష:— నీమాట చదువుకొనుటయందు ఇష్టము లేనివారికి బాగుగ వర్తించును. కొన్ని సినిమాలు చూచుట వలన పిల్లలు పాడగుదురని మా బావ నాతో చెప్పెను. సినిమాలో చూచిన ప్రకారము కొందఱు దొంగతనములు నేర్పుగ చేయుచున్నారు.

రామా:— నీవు చెప్పుమాట కాదనను. దేనిలోనైనను మంచిచెడ్డలు కలసి ఉండును. మనము జాగ్రత్తగా ప్రతిదానిని పరిశీలించి తగినరీతిని ఆచరణలో పెట్టిన ఏ మాత్రమును నష్టముండదు. మితిమీఱిన అన్నిటియందును చెడు కనుపించును. మంచి సినిమాలే చూపించవలెనని ప్రభుత్వమువారు కట్టుదిట్టము చేయవలెను.

శేష:— ఈ సినిమాలు ఎన్నిసంవత్సరముల క్రిందట పుట్టినవి?

రామా:— మొదట ఛాయాచిత్రమును తీయుట అమెరికా దేశస్థుడు 'ఈస్టుమను' అను పండితుడు కనిపెట్టెను. ఆవల దానిననుసరించి ఫ్రాన్సు దేశవాసియగు 'లీమెర్' అను ఆయన సినిమా యంత్రమును కనిపెట్టెను.

**[35]**

IEB Copyright © 2012

## 1.2 CONTEXTUAL

క్రింది ఇచ్చిన "పోస్టాఫీసు" నాటకంలో భాగం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

* * *

తండ్రి : గోపీ ! ఈ కార్డు పోస్టుచేసిరా.

గోపి : అంటే ఏం చెయ్యాలి నాన్నగారూ ?

తండ్రి : మీ బడికి వెళ్ళేదారిలో పోస్టాఫీసు ఉంది. తెలుసుకదా ! పోస్టాఫీసు బయట పోస్టు బాక్సు ఉంటుంది. ఈ కార్డు అందులో పడవెయ్యాలి.

గోపి : అందులో వేస్తే ఏమవుతుంది ?

తండ్రి : ఇదుగో ! ఇటుచూడు. కార్డుమీద ఇక్కడ చిరునామా రాశాను. ఇది మామయ్యగారి చిరునామా. మామయ్య పేరు, ఊరు, జిల్లా, పిన్ కోడ్ నెంబరూ అన్నీ దీనిమీద రాసి ఉన్నాయి. పోస్టుడబ్బాలో వేసిన ఈ కార్డును పోస్టాఫీసువాళ్ళు మామయ్య ఊరికి పంపిస్తారు. అక్కడి పోస్టాఫీసువాళ్ళు మామయ్యకు ఈ కార్డు అందిస్తారు.

గోపి : పోస్టాఫీసువాళ్ళు చేసే పని అదా ! నాకింతవరకూ తెలియదు.

తండ్రి : పోస్టాఫీసులు అందుకే ఉన్నాయి. వార్తలు పంపాలంటే వెనకటి రోజుల్లో మనుషులే వెళ్ళి చెప్పేవారు. ఇప్పుడొక కార్డుమీదనో, ఇన్ లాండ్ కవరులోనో లేక కవర్లోనో విషయం రాసి తపాలాపెట్టెలో పడేస్తే చాలు, అది ఎవరికి చేరాలో వాళ్ళకు చేరుతుంది.

గోపి : ఇలాంటి పోస్టాఫీసులు అన్ని ఊళ్ళల్లోనూ ఉన్నాయా ?

తండ్రి : ఇప్పుడు దాదాపు అన్ని ఊళ్ళల్లోనూ ఉన్నాయి. మరీ చిన్న ఊరైతే ఆ పక్కనే ఉండే పెద్ద ఊర్లో ఉంటుంది.



గోపి : మనం రాసిన ఉత్తరాలన్నీ ఆ ఊళ్లకు ఎలా వెళ్తాయి?

తండ్రి : బస్సుల్లో, రైళ్ళలో, విమానాల్లో వెళ్తాయి. ఈ సదుపాయం లేనిచోట్ల కాలినడకన కూడా పంపిస్తారు. మనం రాసిన అడ్రసులను బట్టి ఏ ఊళ్ళకు ఏవి వెళ్ళాలో వేరే వేరే సంచుల్లో పోస్టాఫీసువాళ్ళే పంపిస్తారు.

గోపి : అప్పుడప్పుడూ పోస్ట్‌మేన్ వచ్చి డబ్బులిస్తూ ఉంటాడే ! ఎందుకిస్తాడు ?

తండ్రి : పోస్టాఫీసుద్వారా ఇతర ఊర్లకు డబ్బు పంపించే సదుపాయం ఉంది. దీన్ని మని ఆర్డరు అంటారు. పట్నంలో చదువబోయే మీ అన్నయ్యకు ప్రతి నెలా మనం అలానే డబ్బు పంపించాలి.

గోపి : మని ఆర్డరు అంటే ఏమిటో వివరంగా చెప్పండి నాన్నగారూ !

తండ్రి : పోస్టాఫీసులో మనిఆర్డర్ కొరకు ఒకఫారం దొరుకుతుంది.దాన్నిపూర్తి చేసిడబ్బుకట్టిస్తే అన్నయ్యకు మరోపోస్ట్‌మేన్ అక్కడ అందిస్తాడు.

గోపి : పోస్టాఫీసువల్ల ఇంకే ఉపయోగాలున్నాయి ?

తండ్రి : వాటిల్లో మనం డబ్బు దాచుకోవచ్చు. మీ బడి పిల్లలకోసం ప్రత్యేకంగా పొదుపు పథకం 'సంచయిక' ఉంది. మీరు దాచుకొన్న డబ్బుపై వడ్డీ కూడా ఇస్తారు. మీ మేస్టారినడిగి నీవుకూడా సంచయికలో చేరు. నేను నీకపుడపుడూ ఇచ్చే చిల్లర డబ్బులు దుబారాచేయకుండా సంచయికలో దాచుకొంటే నీకు తర్వాత్తర్వాత పనికొస్తాయి. కొన్ని పెద్దగ్రామాల్లోని పోస్టాఫీసుల్లో టెలిగ్రాం సౌకర్యం కూడా ఉంటుంది.

గోపి : టెలిగ్రాం అంటే ఏమిటి నాన్నగారూ !

తండ్రి : టెలిగ్రాం అంటే వేగిరంగా తంతి తీగలద్వారా వెళ్ళేవార్త. ఒక చోటినుండి మరోచోటికి తక్కువ సమయంలో వార్త చేరుతుంది.

గోపి : ఇన్ని పనులు చేయడానికి పెద్ద పట్టణాల్లో ఒక్క పోస్టాఫీసు సరిపోతుందా ?

తండ్రి : పెద్దపట్టణాల్లో చిన్న తపాలా కార్యాలయాలు (బ్రాంచి పోస్టాఫీసులు) చాలాఉంటాయి.అందువల్లసౌకర్యంగాఉంటుంది.తంతికార్యాలయాలు కూడా వేరుగా ఉంటాయి. వీటికి ముఖ్య కార్యాలయాలు కూడా ఉంటాయి. ఇవన్నీ ప్రజలకు వార్తా సౌకర్యాలు కల్గిస్తున్నాయి.

గోపి : సరే ! తెల్సింది నాన్నగారూ ! దార్లో ఉత్తరం పోస్టుచేసి బడికి వెళ్తాను. నా మిత్రులకుకూడా ఈ విషయాలన్నీ చెప్తాను. ఈరోజే మా మాస్టార్ని అడిగి 'సంచయిక' లో డబ్బు దాస్తాను.

IEB Copyright © 2012

1.2.1 ఈ కింది పదాలకు అర్థాలు రాయించండి.

(a) సదుపాయం – సౌకర్యం

(b) వేగిరం – తొందర (2 × 4 = 8)

1.2.2 ఈ కింది వాక్యాల్లోని ఖాళీలను పాఠంలోని పదాలతో పూర్తిచేయించండి.

(a) ఇది మామయ్యగారి ________________.

(b) బస్సు సదుపాయంలేనిచోట్ల ______________ కూడా పంపిస్తారు.

(c) చిరునామాలో ____________________ విధిగా రాయాలి.

(d) సంచయికలో ______________ డబ్బుపై వడ్డీకూడా

(e) దార్లో ఉత్తరం _____________ బడికి వెళ్లాను. (6)

1.2.3 ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయించండి.

(a) పోస్టాఫీసువాళ్ళు చేసే పని ఏమిటి ?

(b) మనం పోస్టుడబ్బాలో వేసిన ఉత్తరాలను వాళ్ళు ఎలా ఇతరులకు చేరవేస్తారు ?

(c) పాఠశాలలోని పొదుపు పథకం పేరేమిటి ?

(d) పెద్దపట్టణాల్లోని పోస్టాఫీసులు ఏ సౌకర్యాలు కల్గిస్తాయి ?

(e) టెలిగ్రాం అంటే ఏమిటి ?

(f) చిల్లర డబ్బులు ఏంచేస్తే బాగుంటుంది ?

(g) పోస్టాఫీసువాళ్ళు చేసే పనులు ఏమిటి ?

(7 × 3 = 21)

**[35]**

IEB Copyright © 2012 

## 2. వ భాగము (SHORT STORY)

### 2.1 ESSAY

ఈ క్రింది "కృతఘ్నత" కతను చదివి, అర్థం చేసికొని మీ సొంత వాక్యములతో కతను క్లుప్తంగా వ్రాయండి:

# కృతఘ్నత

ఒకప్పుడు ఒక బాటసారి అరణ్యమార్గమున నడచి పోవుచుండెను. దారి ఇరుప్రక్కలను దట్టమగు పొదలతో నిండియుండెను. అతడు కొంతదూరము పోవుసరికి ఒక పొద తగులబడుచుండెను. ఆ మంటలమధ్యమున ఒక నాగుబాము ఎటుపోవుటకును వీలు లేనిదై మరణభీతిచే విచారించుచుండెను. దయగల ఆ మార్గస్థుడు ఆ దృశ్యమును చూచుచు అచట నిలబడెను.

తన దిక్కునకు చూచుచున్న పాంథుని చూచి త్రాచుపాము ఇట్లనెను: "ఓ మహానుభావా! ఆపదలో తగుల్కొనిన నాకు నీవు భగవంతునివలె ప్రత్యక్షమయితివి. లోకములో పరోపకారమొనర్చుటకంటె వేఱొక ఉత్తమధర్మము లేదుకదా! ఏదైన ఉపాయముచేసి నన్ను ఈ అగ్ని జ్వాలలనుండి రక్షింపుము. ఒక ప్రాణదానముచేయుట వేయి యజ్ఞము లొనర్చుటతో సరియగును. కావున ఆలసింపక నన్ను ఈ అపాయమునుండి రక్షింపుము."

IEB Copyright © 2012

కరుణాళువగు ఆ బాటసారి సర్పము చెప్పిన మాటలను విని జాలిపడెను. వెంటనే తనకడనున్న చేతికఱ్ఱ కొనకు సంచిని కట్టి, నేర్పుతో మంటలమధ్యమునకు వదలెను. ప్రాణ భయముచే అసురుసురై యున్న ఆ భుజంగము తోడనే సంచిలో



దూరెను. అపుడు పాంథుడు ఆ సంచిని మెల్లగ బయటకు తీసి నేలపై వదలెను. పాము సంచినుండి బయటకువచ్చుటయే తడవుగ ఆ బాటసారిని కఱవబోయెను. ఉపకారము చేసిన ఆ తెరువరి పాము తనపైకి విషము గ్రక్కుచు వచ్చుటనుజూచి భయపడి మనసులో ఇట్లు అనుకొనెను: ''ఇది మిగుల క్రూరమైనది. క్రూరజంతువులకు ఎన్నడును సాయము చేయరాదు. నేను బుద్ధిహీనుడను. దీనిని మంటలనుండి ఈవలకు దీసితిని. దీని బారినుండి తప్పించుకొనుటకు, ఇచ్చవచ్చినట్లు పరుగెత్తుటకు కూడ వీలులేదు. మార్గమునకు ఇరు పార్శ్వములును

పొదలతోడను, వృక్షములతోడను నిండి ఉన్నవి. ఈ పాము నా వెంట బడినది. ఈ ఇఱుకు త్రోవలో దీని బారినుండి తప్పించుకొనలేను. అయ్యో! నా అంతట నేను ఈ అపాయము తెచ్చిపెట్టుకొంటిని. ఈ అరణ్యమున నన్ను కాపాడువారు ఎవరును లేరు.''

ఇట్లు అనుకొనుచు అతడు శక్తికొలది కాళ్లు తడబడుచుండగ పరుగెత్తసాగెను. త్రాచుపాము పడగ విప్పి భయంకరముగ అతనిని వెంబడించెను. కొంతదూరము పోవుసరికి ఒక నక్క అతనికి ఎదురువచ్చెను. ఆ నక్క బాటసారిని, తరుముకొనివచ్చుచున్న పామునుకూడ చూచి సంగతి గ్రహించెను. వెంటనే పాంథునితోడను, పాముతోడను నక్క ఇట్లు పలికెను:''ఓయీ, 'పాఱుబోతా! ఏల అట్లు పరుగెత్తుచున్నావు? ఇచట ఆగుము. ఓ భుజంగమా! అనవసరముగ నీవు ఏల ఈ మూర్ఖుని వెంట పోవుచున్నావు? మీ మీ సంగతి నాకు చెప్పుడు.''నక్క మాటలు విని పాము ఆగెను. పాంథుడును పరుగెత్తక నిలిచెను. అప్పుడు బాటసారి నక్కతో ఇట్లు చెప్పెను:''నేను ఈ అరణ్యమున ఈ ఇఱుకు త్రోవ వెంట నడచుచుంటిని. కొంతదూరము పోవుసరికి ఈ పాము మంటల మధ్యమున చిక్కి ప్రాణాపాయస్థితిలో ఉండెను. నేను దయతలచి పాము మాటలు నమ్మి, క్రూర జంతువు అనియైనను తలపక దీనిని రక్షింపవలెనని అనుకొంటిని. నాకడ ఉన్న చేతికఱ్ఱకు ఈ గుడ్డసంచిని కట్టి ఉపాయముతో మంటల మధ్యభాగమునకు విడిచితిని. పాము ఈ సంచిలో దూరియుండగా నేను సంచిని బయటకు

IEB Copyright © 2012

లాగితిని. సంచినుండి బయటకు వచ్చుటయే తడవుగ ఈ
పాము నన్ను కఱచుటకు వెంటాడుచున్నది."

నక్క ఆ మాటలు విని "ఇంత పెద్ద పాము ఈ చిన్న
సంచిలో ఎట్లు దూరినది? నేను నమ్మజాలను" అనెను. అపుడు
పాము "ఈతడు చెప్పినది నిజమే. నేను ఇప్పుడుకూడ ఈ
సంచిలో ప్రవేశింపగలను" అనెను. నక్క బాటసారికి "సంచిని
ఆవల పడవేయుము" అని సంజ్ఞ చేసెను. సంచిని పడవేయు
టయే తడవుగ పాము దానిలోనికి దూరెను. తెలివిగల ఆ
నక్క మార్గస్థునికి సంచిలో దూరిన పామును చేతి బడియతో
మోదుము అని సైగ చేసెను. వెంటనే అతడు దానిని తన చేతి
కఱ్ఱతో చావమోదెను. అప్పుడు నక్క పథికునితో "ఎన్నడును
నీవు క్రూరజంతువులపై దయజూపకుము. పొమ్ము" అనెను.
బాటసారి ప్రాణము దక్కినందులకు సంతసించుచు పోయెను.

**[35]**

## 2.2 CONTEXTUAL

# బాలవీరుడు

(ఆపదలో ఉన్నవారిని ఆదుకొనే లక్షణం పెంపొందించడమే ఈ పాఠం ఉద్దేశం.)

**ఈ పాఠంలోని కొత్త పదాలు :**

ఆటవిడుపు, మాదిరి, సమీపం, ప్రవహించు, గెంతులేయు, ఒరిసి, అపాయం, శకించు, జారిపోవు, వేగం, రోదించు, పరుగు, సాహసం, రక్షించు, గుమిగూడు, కాళ్ళావేళ్ళాపడు, బతిమిలాడు, కేవలం, స్థానికం, నిండు ప్రాణం, జల సమాధి, ఖాయం, వలదు, వారించు, ఉదుటున, పాదరసంలా పనిచేయు, ప్రథమ చికిత్స, ఊపిరాడు, బయటపడు, అబ్బురపడు, ప్రశంస, వ్యాపించు, వేనోళ్ళపొగడు, అభినందన, సందేశం.

*　　　*　　　*

ఆ రోజు రెండవ శనివారం. పాఠశాలలకు సాధారణంగా సెలవురోజు. సెలవురోజంటే, చదువుకొనే పిల్లలకు ఆటవిడుపు కదా ! అందువల్లే చాలామంది పిల్లల మాదిరిగా అనిల్, అరుణ్, సందీప్, టింకూ సమీపంలో ఉన్న కాలువగట్టుమీది ఖాళీస్థలంలో ఆడుకోవడానికి వెళ్ళారు.

ఆ కాలువ వరంగల్ పట్టణాన్ని ఆనుకొని ప్రవహిస్తోంది. దాన్ని కాకతీయ కాలువ అంటారు. ఈ కాలువ బ్యాంకు కాలనీకి దగ్గర్లో ఉంది. పిల్లలు నలుగురూ పదేండ్లలోపువారే. ఆడుతూ, పాడుతూ, నవ్వుతూ, తుళ్ళుతూ, గెంతులేస్తున్న అరుణ్ కాలిచెప్పు గట్లనొరిసి ప్రవహిస్తున్న కాలువలో పడింది. కాలిచెప్పు నీటిలోనుండి తీద్దాం అని అపాయాన్ని శంకించకుండా కాల్వలోకి దిగాడు అరుణ్. అంతే ! నీళ్ళలోకి జారిపోయాడు. కేకలేస్తూ, చేతులు చాపుతూ సాయం కోసం యేడ్చాడు కాల్వలో

IEB Copyright © 2012

కొట్టుకొనిపోతూ. ఇది చూచిన తోటి బాలుడు అనిల్ పరుగెత్తి తన చేయి అందించ ప్రయత్నించాడు. అంతే !! ఇద్దరూ లోతైన కాల్వలోకి జారిపోయారు. వారిద్దరికీ ఈదడం రాదు. ప్రవాహవేగానికి కొట్టుకొనిపోతూ ఉన్నారు.

దీన్నంతా గమనిస్తూ ఉన్న టింకూ భయంతో ఏడుస్తూ పరుగెత్తుకుంటూ దగ్గర్లోనే ఉన్న తన ఇంటికి పోయి వాళ్ళ అమ్మమ్మకు విషయం చెప్పాడు. ఆమె పెద్దగా రోదిస్తూ కాల్వగట్టుకు పరుగుతీసింది. ఇది చూచిన జనం వందలాదిగా పోగయ్యారు.

క్షణాలు గడుస్తున్నాయి. నీటిలో అరుణ్- అనిల్ మునుగుతూ తేలుతూ పోతున్నారు. కాల్వగట్టు మీది జనం ఎవరూ కూడా సాహసంచేసి వాళ్ళను రక్షిద్దామని ప్రయత్నించలేదు. వాళ్ల అమ్మమ్మ గుండెలు అవిసేలా అక్కడ గుమిగూడిన వారందర్నీ కాళ్ళావేళ్ళాపడి బతిమిలాడుతోంది, తన మనవళ్ళను రక్షించమని. ఎవరూ సాహసించలేదు.

ఆ క్షణంలో మీరైతే ఏంచేస్తారు ?





ఈ విషయం విని పరుగెత్తుకుంటూ అక్కడికి వచ్చిన ఆకుల శ్రీకాంత్ సాహసం చేశాడు. అతడు కేవలం పద్నాల్గు సంవత్సరాలవాడు.

IEB Copyright © 2012 

స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఆలస్యం అయితే నిండు ప్రాణాలు జలసమాధి అవడం ఖాయం. పెద్దవాళ్ళు వద్దని వారిస్తున్నా, కళ్ళద్దాలు కాల్వగట్టు మీద పడేసి బట్టలైనా విప్పకుండా ఒక్క ఉదుటున కాల్వలోకి దూకాడు. ఈదుకుంటూపోయి ముందుగా అనిల్‌ని ఒడ్డుకు చేర్చాడు. ఇక్కడే అతడి ఆలోచన పాదరసంలా పనిచేసింది. ఇద్దర్నీ పట్టుకుంటే తాను గూడా మునిగిపోయే ప్రమాదముండేది. మళ్ళీ ఈదుకుంటూ వెళ్ళి రెండో అబ్బాయి అరుణ్‌ని లాక్కొచ్చాడు కాని అప్పటికే ఆలస్యమైంది. నీళ్ళు మింగిన అరుణ్ ప్రథమ చికిత్స చేసినప్పటికీ ఊపిరాడక ప్రాణం వదిలాడు. ముందుగా ఒడ్డు చేరిన అనిల్ ప్రాణాలతో బయటపడ్డాడు.

శ్రీకాంత్ సాహసానికి అందరూ అబ్బురపడ్డారు. ప్రశంసల వర్షం కురిపించారు. ఈ విషయం జిల్లా, రాష్ట్రం, దేశమంతటా జాతీయ స్థాయిలో పత్రికలూ ప్రశంసించాయి. భారత ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం ధైర్యసాహసాలు ప్రదర్శించే బాలబాలికలకు ఇచ్చే జాతీయ అవార్డు 1990 వ సంవత్సరానికి ఈ అబ్బాయికి ఇచ్చింది. రాష్ట్రం నలుమూలలనుండి శ్రీకాంత్‌కు అభినందన సందేశాలు అందాయి. ప్రధానమంత్రినుండి అవార్డును స్వీకరించిన శ్రీకాంత్ 1991 గణతంత్ర దినోత్సవంనాడు ఢిల్లీలో జరిగిన పెరేడ్‌లో ఏనుగుపై ఊరేగాడు.

సాహస బాలుడైన శ్రీకాంత్‌ను కన్న తలిదండ్రులు లక్ష్మీకాంతమ్మ, సమ్మారావులు. వారు అదృష్టవంతులు. అభినందనీయులు.

బాలలూ ! మీరుకూడా అవసరం వచ్చినపుడు సాహసం ప్రదర్శిస్తారు గదూ !!

IEB Copyright © 2012

2.2.1 ఈ క్రింది పదాలకు అర్థాలు రాయించండి.

(a) ఆటవిడుపు — విశ్రాంతి

(b) ప్రవహించు — పారు

(c) సమీపం — దగ్గర

(d) ఒరిసి — రాచుకొని

(e) శంకించు — సందేహించు

(f) రోదించు — ఏడ్చు

(g) పోగవు — గుమిగూడు

(h) సాహసం — ధైర్యం

(i) రక్షించు — కాపాడు

(j) గుండెలు అవియు — జాలి కలుగు

(k) గ్రహించు — స్వీకరించు

(l) ఖాయం — నిశ్చయం (12)

2.2.2 ఈ క్రింది వాక్యాలను ఉదాహరణలో చూపిన విధంగా పూర్తి చేయించండి.

ఉదా : ఆటస్థలం **బ్యాంకు కాలనీకి** ఆనుకొని ఉంది.

(a) మా పాఠశాల ________ ఆనుకొని ఉంది.

(b) మా మిత్రుని ఇల్లు ________ ఆనుకొని ఉంది

(c) మా ఇల్లు ________ ఆనుకొని ఉంది.

(d) మా ఊరిలోని గ్రామపంచాయితి ________ ఆనుకొని ఉంది.

(4)

2.2.3 ఈ క్రింది పదాలను **సొంతవాక్యాలలో** రాయించండి.

(a) ఆటవిడుపు ______________

(b) ఆడుతూ పాడుతూ ______________

(c) గెంతులేయు ______________

(d) శంకించు ______________

(e) జారిపోవు ______________

(f) పరుగుతీయు ______________

(g) బతిమిలాడు ______________

(h) బయటపడు ______________

(i) ఊపిరాడు ______________

(j) ప్రాణంవదలు ______________

(10)

2.2.4 **ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి – రాయించండి.**

(a) సెలవురోజుల్లో చాలామంది పిల్లలు ఏం చేస్తారు ?

(b) పిల్లలిద్దరికీ ఈదడం రాకపోవడంవల్ల ఏం జరిగింది ?

(c) ప్రజలు కాల్వలో దూకడానికి ఎందుకు సాహసించలేదు ?

(d) శ్రీకాంత్ ఆలోచన ఎలా పనిచేసింది ?

(e) భారత ప్రభుత్వం శ్రీకాంత్‌ను ఎలా గుర్తించింది ?

(f) అపాయకరమైన సమయాల్లో ప్రతి వ్యక్తి ఏంచేయాలి ?

(g) శ్రీకాంత్ స్థలంలో మీరే ఉంటే ఏంచేసేవారు ?

(h) మీకు ఈతరాదు. మీరొకరే అలాంటి చోట ఉన్నారు. అయితే ఏంచేస్తారు ?

(i) ' నిండు ప్రాణాలు జలసమాధి అవటం ' అంటే ఏమిటి ?

(9)

**[35]**

3. వ భాగము

నవల **NOVEL**

3.1 **CONTEXTUAL**

ఈ క్రింది ఇచ్చిన పేరా "కష్ట నష్టాలు" లోనిది. అది చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

# కష్ట నష్టాలు

రామనాథం ఆ ఊళ్ళో మోతుబరి రైతు. అతని ఏకైక పుత్రుడు సోమనాథం. అతడు పెద్ద చదువులు చదివి ఇంటికి తిరిగి వచ్చాడు. తాను చేస్తున్న వ్యవసాయం తన కొడుక్కి అప్పగించి తాను విశ్రాంతి తీసికొందామనుకొన్నాడు రామనాథం.




కాని సోమనాథానికి వ్యవసాయం చేయాలని లేదు. అతడు తన తండ్రితో "వ్యవసాయం అంతగా లాభసాటి కాదు. కష్టపడినందుకు తగిన ఫలితం ఉంటుందను కోవటానికి వీలులేదు. అతివృష్టి అనావృష్టి ఏర్పడి చేసిన శ్రమ అంతా బూడిదపాలు కావచ్చు" అన్నాడు.

కొడుకు మాటలకు నివ్వెరపోయి రామనాథం "అయితే ఏం చేయాలని నీ ఉద్దేశం ? ఆ విధంగానే చేయి" అని అన్నాడు.



సోమనాథం ఆ ఊళ్ళోనే లక్షలమీద వ్యాపారం చేస్తున్న ఓ ప్రముఖుణ్ణి కల్సికొని " ఏ విధమైన వ్యాపారం లాభసాటిగా ఉంటుందంటారు " అని అడిగాడు.

ఆ వ్యాపారి నిట్టూర్చి, " ఏం వ్యాపారం నాయనా ! చదువుకున్న వాడివి. చూస్తూ చూస్తూ ఈ రొంపిలో ఎందుకు దిగుతావు ? వ్యాపారం వెనుకటంత లాభసాటిగా ఉండటంలేదు. వ్యాపారస్థులు జాస్తి అయ్యారు. పోటీ హెచ్చింది. వ్యాపారం చేసేవాడికి సుఖం లేదు. శాంతి లేదు. " అన్నాడు.



వ్యాపారంలోని కష్టనష్టాలను గురించి వివరంగా విన్న తర్వాత సోమనాథానికి వ్యాపారంమీద విముఖత పుట్టింది. అతను అక్కడి నుండి నేరుగా నగరానికి వెళ్ళి అక్కడ ఒక పెద్ద ప్రభుత్వోద్యోగిని కల్సికొని తన విషయమంతా చెప్పి ఏదైనా ఒక ఉద్యోగం ఇప్పించమన్నాడు. "ఎందుకు నాయనా ! కొలువు చేస్తానంటున్నావ్. ఉద్యోగం చేయడమంటే కత్తిమీద సామే ! యజమానికి ఆగ్రహం కల్గినా, అనుగ్రహం కల్గినా ప్రమాదమే. ఆత్మాభిమానం చంపుకొని నౌకరీ చేయాలి. ఎంతచేస్తే మాత్రం ఊరా ? పేరా ? చదువుకొన్నావ్, తెలివితేటలున్నాయ్. భూములున్నాయంటున్నావ్. నీ తెలివితేటలు వ్యవసాయంలో చూపావంటే నీవింత తిని పదిమందికి ఇంత కూడు పెట్టగలుగుతావు. ఈ ఉద్యోగాల బ్రతుకులు చాలీ చాలనివి. ఇంతా చేసి ఉద్యోగం దొరకాలంటే మాటలు కాదు."

ఆ ఉద్యోగి చెప్పిన మాటల్లో నిజం ఉందని సోమనాథానికి తోచింది. ఇంటికి తిరిగి వచ్చాడు. ముఖం వేలాడేసుకొని వచ్చిన కొడుకును చూచి రామనాథం విషయం తెల్సికొని ఇలా అన్నాడు.

IEB Copyright © 2012

" నీ వొక్క వ్యవసాయంలోనే కష్టనష్టాలున్నాయనుకొన్నావు నాయనా ! అది నీ తప్పు కాదు. నీకు వ్యవసాయం గురించి ఏమాత్రం అనుభవం ఉంది ? వాస్తవం ఏమంటే ఎక్కడ లాభమనేది ఉంటుందో అక్కడ కాస్తో-కూస్తో నష్టంకూడా ఉంటుంది. పూర్తి సుఖంతో కూడి అచ్చంగా లాభమే ఇచ్చే పని ఎక్కడా ఉండదు. జీవితంలో కష్టనష్టాలు అడుగడుగునా ఉంటాయి. మనిషికి కావాల్సింది దీక్షా, ఆత్మ స్థైర్యమూనూ. ఇవి ఉంటే ఎన్ని కష్టనష్టాలెదురైనా వాటిని ఎదుర్కొని జయించవచ్చు " అన్నాడు.



తండ్రి మాటలతో సోమనాథం మనస్సు కుదుటపడింది. అతను వ్యవసాయమే చేసి సమర్థుడనిపించుకొన్నాడు.

(శ్రీ గంగిశెట్టి శివకుమార్ గారి రచన)
(యథా రాజా తథా ప్రజా - బాలల అకాడమీ ప్రచురణ)

## ప్రశ్నలు

3.1.1

ఈ క్రింది పదాలకు అర్థాలు వ్రాయించండి.

(a) ఏకైక - ఒకే ఒక

(b) అతివృష్టి - ఎక్కువ వానలు

(c) నివ్వెరపోవు - ఆశ్చర్యపడు

(d) అనుగ్రహం - దయ

(e) రొంపి - బురద

(5 × 2 = 10)

3.1.2 ఈ కింది పదాలను సొంతవాక్యాల్లో రాయించండి

(a) అప్పగించు

(b) లాభసాటి

(c) నివ్వెరపోవు

(d) పోటీపెచ్చు

(e) బూడిదపాలు (10)

3.1.3 ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయించండి.

(a) రామనాథం ఏం చేద్దామనుకున్నాడు ?

(b) సోమనాథం తండ్రితో ఏమని చెప్పాడు?

(c) సోమనాథానికి వ్యాపారి ఏం చెప్పాడు?

(d) సోమనాథానికి ఉద్యోగి ఏం సలహా ఇచ్చాడు?

(e) సోమనాథం మొదట ఏయే వృత్తులు లాభసాటిగా ఉంటాయనుకొన్నాడు?

(5 × 2 = 10)

3.1.4 ఈ కింది వాక్యాలలోని ఖాళీలను మీ పుస్తకంలోని పదాలతో పూర్తిచేయించండి.

(a) రామనాథం ఆ ఊళ్ళో ___________ రైతు.

(b) రామనాథం__________ పుత్రుడు సోమనాథం.

(c) కొడుకు మాటలకు రామనాథం ____________.

(d) వ్యాపారం చేసేవాడికి ___________ లేదు.

(e) ఉద్యోగాల బ్రతుకులు ____________.

(5)

**[35]**

లేక

3.2 **ESSAY**

మీరు చదివిన ఒక మంచి ప్రముఖ నవలను (తెలుగు నవల) మీ సొంత వాక్యములలో 1½ పేజీలకు మించకుండా వ్రాయండి.

**[35]**

IEB Copyright © 2012

4. వ భాగము

పద్యము **POEMS**

4.1 **CONTEXTUAL**

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

# మర్రి విత్తనం

కాకి మర్రి పండు తెచ్చి
తాటి చెట్టు మీద కొచ్చి
కాళ్ళ మధ్య నొక్కిపట్టి
ఆరగింపు మొదలు పెట్టె.

అంత ఒక్క మర్రి గింజ
ఆ మట్టల మధ్య రాలె
అంత చిన్న విత్తు చూచి
ఆహాహాయని నవ్వె తాడి.

గాలిలోని ధూళికన్న
కంటిలోని నలుసుకన్న
కర్రి ఆవగింజకన్న
మర్రి గింజ చాల చిన్న.

నా కాయలు ముంతెడేసి
నా గింజలు పట్టెడేసి
నా విత్తులు కాయలు రాలిపడ్డ
నలిగిపోవు నక్కనడ్డి.

ఇనుపగుళ్ళవంటి గట్టి
నాకాయల భయంపుట్టి
నరులు నన్ను చేరరారు
నా నీడను నిదురపోరు.

ఇంత చిన్న గింజ నుంచి
ఎంత మొక్క ఎదిగివచ్చు ?
బెత్తెడేమొ, జానెడేమొ
మహా అయితె మూరెడేమొ.

తనపక్కని నిలిచియున్న
ఆకాశమునంటుచున్న
నన్ను చూచి అంత చిన్న
మొక్క ఎంత భయపడునో !

తాళ వృక్ష మీ తీరున
చాలసేపు తనివి తీర
జాలిపడియె – నవ్వుకొనియె
రకరకాల వగలుపోయె.

బొంత కాకి ఎగిరిపోయె
కొన్నినాళ్ళు గడచిపోయె
మర్రి విత్తనమ్ము మాట
మరచిపోయె తాటిచెట్టు.

వానలు పడి తాటి మీది
వట బీజము మోసులెత్తె
చిట్టిపొట్టి నూగువేళ్ళు
పట్టుకొరకు పాకులాడె.

గిర్రున నేడాది తిరిగె
మర్రి మొక్క మూరెడాయె
దాని వేళ్ళు తాటిచెట్టు
కంఠానికి ఉచ్చులాయె.

తాటి మాను మీద మర్రి
తాపడమైనట్లు పెరిగె
వామనమూర్తి విధమ్మున
వటము తాటినాక్రమించె.

IEB Copyright © 2012

4.1.1 ఈ క్రింది వాక్యాలలోని ఖాళీలను పాఠంలోని పదాలతో పూర్తిచేయించండి

(a) కాకి మర్రి పండును __________ నొక్కి పట్టింది.

(b) మర్రిగింజ ఆ __________ మధ్య రాలె.

(c) బెత్తెడేమో జానెడేమో __________ మూరెడేమో.

(d) తొడికాయల భయానికి __________ నన్ను చేరరారు.

(e) చిట్టిపొట్టి __________ కొరకు పాకులాడె.

(f) నాకాయలు __________ నాగింజలు పట్టెడేసి.

(g) __________ నిలిచియున్న ఆకాశము నంటుచున్న. (7)

4.1.2 ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయించండి

(a) ఎవరికి సూర్యదర్శన ప్రాప్తంకాలేదు?

(b) సూర్యదర్శనం కాకపోతే ఏమవుతుంది?

(c) గర్వాంధుడు తుట్టతుదకు ఏమవుతాడు?

(d) దొడ్డవారిని అపహసిస్తే ఏమవుతుంది?

(e) దొడ్డవారంటే ఎవరు?

(5 × 2 = 10)

4.1.3 ఈ క్రింది వాక్యములకు అర్థమివ్వండి

(a) తాపడమైనట్లు

(b) రకరకాల వగలుపోయె

(c) భయంపుట్టె

(d) గాలిలోని ధూళికన్న

(e) నలిగిపోవు

(f) వాసన మూర్తి

(6 × 3 = 18)

**[35]**

4.2 **CONTEXTUAL**

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

## శ్రీరామచంద్రుడు



ఆకాశములో రాకా చంద్రుడు
వన్నెల చిన్నెల వెన్నెలకురిసెను

భూలోకములో బాలకుడొక్కడు
కన్నుల విందుగ కాంచెను చంద్రుని

కాంచిన తోడనె కరములు చాచెను
కాని అందునా గగన బింబములు ?

కరముల కందని గగన బింబమును
కోరి బాలకుడు మారాం చేసెను

అందరాని ఆ చందురునే తన
కిమ్మని బాలుడు ఏడువసాగెను

ఎన్నో బొమ్మలు ఎన్నో సొమ్ములు
ఎన్ని తెచ్చినా అన్ని వలదనె

తల్లి చెప్పినా తండ్రి చెప్పినా
ఎందరు చెప్పిన ఏడుపు మానడు

అపుడా బాలుని అల్లరిమాన్పగ
మంచి ఉపాయము నెంచిరి అందరు

ఆతని చేతికి అద్దము నిచ్చిరి
అద్దము లోపల అగపడె చంద్రుడు

ఆకాశములో అది శశి బింబము
శిశువు చేతిలో శశి ప్రతిబింబము

అది గని నవ్వెను ముదమున బాలుడు
అది గని నవ్విరి అమ్మా నాన్నా

అది గని జాబిలి ఆనందించెను
ఆనందించిన వళిల బిగమ్ములు

మీరెరుగుదురా మారాంచేసిన
గారపు బాలుడు శ్రీరాముడనీ

IEB Copyright © 2012

4.2.1 ప్రశ్నలు

(a) బాలుడు ఏమని మారాం చేశాడు ?

(b) ఏ ఉపాయంలో బాలుని అల్లరి మాన్పాడు ?

(c) ఆ బాలుని పేరేమి ?

(d) చంద్రునికై చేతులు జాచెను కాబట్టి, అతనికి ఇంకొక పేరు వచ్చెను, ఏమిటది ?

(e) హిందువులకు వెన్నెల ఏమిటట ?

(5 × 2 = 10)

4.2.2 ఈ క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

(a) చందమామ కావాలని రాముడు ________ చేశాడు.

(b) అద్దంలో ________ కనిపించాడు.

(c) అతని అద్దము ________ నిచ్చిరి.

(d) ఎన్నో బొమ్మలు ఎన్నో ________

(e) అడిగని జాబిలి ________

(5 × 2 = 10)

4.2.3 ఈ క్రింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించి వ్రాయండి.

(a) కనులవిందు

(b) మారాంచేయు

(c) జాబిలి ఆనందించెను

(d) ఆకాశములో

(e) ఏడుపు మానడం

(f) ఉపాయము

(6 × 2 = 12)

4.2.4 ఈ పద్యమునకు నీతి వ్రాయండి (3)

**[35]**

**Total: 70 marks**

IEB Copyright © 2012